# “శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టతతో తోటపల్లి లో భక్తి పారవశ్యం”





**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే11**

మండలంలోని తోటపల్లి గ్రామంలో సోమవారం హనుమత్ నామ సంకీర్తనలతో మేళ తాళాలు మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ను ఘనంగా నిర్వహించారు.ఈ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కోసూరు నారాయణ కుటుంబీకులకు మొదటి నుంచి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ఆలయం కట్టించాలన్న కోరిక ఉండేది. ఈ కోరికను నెరవేర్చాలన్న తపనతో వ్యయ ప్రయాసలు అవరోధాలను అధిగమించి దాతలను సమీకరించి విగ్రహ ప్రతిష్ట జరిపారు. ఈ ప్రతిష్టతో తోటపల్లి గ్రామానికి కొత్త రూపురేఖలు రావడంతో పాటు గ్రామం. అభయ ఆంజనేయస్వామి సంకీర్తనలతో సుందరాకాండ పారాయణలతో శోభిల్లింది. అన్నదాన వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం

### వైద్య సిబ్బందికి వైద్య పరీక్షలు కోసం విచ్చేసిన ప్రజలకు బోజన ఏర్పాటు చేసిన సోమ శేఖర్ నాయుడు

**ఐరాల మే 11 స్వర్ణ సాగరం మే11**

ఐరాల మండలం పాత పాల్యం పంచాయతీ ఒంట్రివారిపలె లో ఉన్న మహిమ సువార్త ప్రార్థన మందిరం నందు వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వహులు ఇమ్మనియెల్ తెలిపారు. అలాగే విచ్చిన వైద్య సిబ్బంది కి మరియువైద్య పరీక్షలు కోసం విచ్చేసిన ప్రజలకు బోజన ఏర్పాటు చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త జై కన్స్టక్షన్ అధినేత మరియు పూతలపట్టు టీడీపీ సీనియర్ నాయకులు మోతుకురి సోమశేఖర్ నాయుడు అడిగిన వెంటనే మాకు తనవంతు సహాయ సహకారం అందించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది చే వచ్చిన చిన్నపిల్లలకు మరియు పెద్దలకు గుండె, బి.పి. షుగర్ వ్యాధులతో బాధపడుతున్న వారికి అనుభవం ఉన్న వైద్యనిపుణులతో చికిత్స చేయడం జరిగింది అలాగే ఈ సి జి, ఈ సి హెచ్ ఓ, బిపి, మరి






యు ఆర్ బి ఎస్ పరీక్షలు ఉచితంగా చేశారని తెలిపారు, వైద్య నిపుణులు లోకేష్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరము నందు చికిత్స చికిత్స చేసుకొని అవసరమైన వారికి డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్యసేవ మరియు ఆయుష్మాన్ భారత్ పీఎంజేఏవై ద్వారా ఉచితంగా శస్త్రచికిత్స చేయబడును అని తెలిపారు అలగే తమ సిబ్బంది కి సహకరించిన పాస్టర్ ఇమ్మానుయేలు కి, అధిక సంఖ్యలో పాల్గొన ప్రజలకు మరియు భోజన ఏర్పాట్లు చేసిన మోతుకూరి సోమశేఖర్ నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జాతిపిత విగ్రహానికి కాంతిపరిచిన షేక్ అఫ్రోజ్

### విద్యుత్ దీపం, కళ్ళజోడు అమర్చిన టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనారిటీ నాయకుడు

**?రేణిగుంట స్వర్ణ సాగరం మే 11**



రేణిగుంట పట్టణ బస్టాండ్ కూడలి వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం పట్ల టిడిపి శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు షేక్. అఫ్రోజ్ అభినందనీయమైన సామాజిక స్పృహను చాటుకున్నారు. ?రేణిగుంట బస్టాండ్లో ఉన్న గాంధీ మండపములో విద్యుత్ దీపాలు లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో జాతిపిత విగ్రహం చీకటిలో ఉండటం, అలాగే విగ్రహానికి ఉండాల్సిన కళ్ళజోడు లేకపోవడాన్ని అఫ్రోజ్ గమనించారు. ఈ పరిస్థితిని చూసి మనస్తాపానికి గురైన ఆయన, తక్షణమే స్పందించి తన సొంత చొరవతో విగ్రహ పునరుద్ధరణ పనులు చేపట్టారు. మండపమునకు నూతనంగా విద్యుత్ దీపాలను(లైట్లు) ఏర్పాటు చేయించి వెలుగులు నింపడమే కాకుండా, గాంధీజీ విగ్రహానికి కొత్త కళ్ళజోడును కూడా అమర్చారు. ?ఈ సందర్భంగా షేక్ అఫ్రోజ్ మాట్లాడుతూ గాంధీ విగ్రహం చీకటిలో ఉండటం, కళ్ళజోడు లేకపోవడం చూసి మనసు బాధపడింది. వెంటనే మండపానికి లైట్లు వేయించి, కళ్ళజోడును అమర్చడం జరిగింది. ఇప్పుడు ఆ మహనీయుని విగ్రహం వెలుగులతో, కళకళలాడుతూ కనిపిస్తుంటే నా మనసుకి ఎంతో తృప్తిగా, సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. ?మహనీయుల విగ్రహాలను, స్మారక చిహ్నాలను గౌరవప్రదంగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఆయన గుర్తు చేశారు. షేక్ అఫ్రోజ్ చేసిన ఈ సత్కార్యాన్ని స్థానికులు, ప్రయాణికులు సాదరంగా అభినందిస్తున్నారు.

# రెవెన్యూ అర్జీలకు ప్రత్యేక పరిష్కారం

### పెండింగ్ దరఖాస్తులపై ఫోకస్

### భూ సమస్యల పరిష్కారంలో ప్రజలకు న్యాయం చేస్తాం: తహసీల్దార్ శ్రీనివాసులు

**స్వర్ణ సాగరం దక్కిలి (మే, 11)**



తిరుపతి జిల్లా మండలంలో పెండింగ్లో ఉన్న రెవెన్యూ అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తహసీల్దార్ ఎం. శ్రీనివాసులు తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, ముఖ్యంగా భూ సమస్యలు వంటి అంశాల్లో ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.సోమవారం దక్కిలి రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా విజ్ఞప్తుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో భూ సర్వేలు, పాస్‌బుక్లు, వారసత్వ హక్కులు, భూ వివాదాలకు సంబంధించిన అర్జీలు అధికంగా వస్తున్నాయని తెలిపారు.ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వేగంగా సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఇప్పటివరకు అందిన దరఖాస్తుల్లో ఎక్కువ భాగాన్ని పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మండలంలో కొనసాగుతున్న 5వ విడత భూముల రీ-సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.అనేక గ్రామాల్లో హద్దుల వివాదాలు, సర్వే సమస్యలు అధికంగా ఉన్నాయని వెల్లడించారు. భూ రికార్డుల డిజిటలైజేషన్ పనులు కొనసాగుతున్నాయని, ఆధార్ లింకేజీ, ఈ-కేవైసీ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేస్తున్నామని చెప్పారు.రెవెన్యూ శాఖపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా సిబ్బంది పని చేయాలని సూచించిన తహసీల్దార్, ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మనుబోలు “యంగీసీటీ జట్టు”విజయకేతనం

### - శశి మెమోరియల్ క్రికెట్ టోర్నీ ఘనంగా ముగింపు




**మనుబోలు, స్వర్ణసాగరం :**

కాగితాలపూరు మైదానంలో నిర్వహించిన శశి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో మనుబోలు యంగీసీటీ జట్టు ఘన విజయం సాధించింది. ఫ్రెండ్స్ ఎలెవన్ కాగితాలపూరు జట్టుతో జరిగిన తుది పోరులో అన్ని విభాగాల్లో ఆధిపత్యం చాటుతూ టైటిల్‌ను కైవసం చేసుకుంది.టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన మనుబోలు యంగీసీటీ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 100 పరుగులు చేసింది. జట్టులో సతీష్ దూకుడుగా ఆడి 48 పరుగులతో జట్టు భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు.అనంతరం 101 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఫ్రెండ్స్ ఎలెవన్ కాగితాలపూరు జట్టు మనుబోలు బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు తట్టుకోలేక 54 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో మనుబోలు యంగీసీటీ జట్టు భారీ పరుగుల తేడాతో విజయం సాధించింది.విజేతగా నిలిచిన మనుబోలు యంగీసీటీ జట్టుకు రూ.15 వేల నగదు బహుమతి అందజేయగా, రన్నరప్‌గా నిలిచిన ఫ్రెండ్స్ ఎలెవన్ కాగితాలపూరు జట్టుకు రూ.10 వేల బహుమతి ప్రదానం చేశారు. తృతీయ స్థానం దక్కించుకున్న పిడూరు జట్టుకు రూ.5 వేల నగదు బహుమతి అందించారు.శశి తల్లిదండ్రులు చేతుల మీదుగా విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డును ప్రతి ఒక్కరికి అందజేస్తాం డాక్టర్ ప్రియాంక



**పూతలపట్టు స్వర్ణ సాగరం మే 11**

పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ అమ్మేపల్లి లో జరుగు సంజీవిని కే సి డి సిటిజన్ డ్రైవ తనిఖీ చేసి కలెక్టర్ గారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ఆదేశాలమేరకు వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక ఉత్తర్వుల ప్రకారం మూడు టీం లుగా వేసి పూతలపట్టు ఒకటవ సచివాలయం పూర్తి సేయాలని ఒక గృహం లో ఎవరిని వదలకుండా సర్వే సేసి ఏ బి హెచ్ ఏ ఆయుస్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డు ను ప్రతి ఒక్కరికి ఇస్తున్నామని తెలిపారు ప్రతి ఒక్కరి హెల్త్ డేటా ఇందులో ఆన్ లైన్ లో పొందు పరుస్తామని వాళ్ళు ఎక్కడైనా ఏ హాస్పిటల్ అయినా ఈ కార్డు సూపించి చికిత్స లు పొందవొచ్చు అని తెలిపారు డాక్టర్ అపాయింట్మెంట్ కూడా ముందే ఈ కార్డు ద్వారా తీసుకోవచ్చని తెలిపారు ముఖ్యమంత్రి గారు కుప్పం లో ప్రారంభించరాని ఇప్పుడు జిల్లా అంత పూర్తి సేయాలని కలెక్టర్ గారు ఆదేశిచ్చారని తెలిపారు ఈ కార్యక్రమం లో పూతలపట్టు ఆరోగ్య సిబ్బంది తలపులనేనివారిపల్లి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# పుస్తక పఠనం పై ఆసక్తి పెంచాలి.

### చిన్నారి ధ్రువ కుమార్ కు ప్రశంసలు



**నెల్లూరు స్వర్ణ సాగరం మే11**

.... చిన్నతనం నుంచి చదువుతోపాటు ఇతర సామాజిక పుస్తకాలు చదివేలా ఆసక్తి కలిగించే అందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని తెలుగు భాష ఉద్యమ నాయకులు సిహెచ్ భాస్కర్ రెడ్డి అన్నారు. ప్రజాసైన్స్ వేదిక. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం. విజ్ఞాన ప్రచురణలు సంయుక్తంగా నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ లో నిర్వహించిన డాక్టర్. జి.విజయకుమార్ స్మారక ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యకిస్తున్న ప్రాధాన్యత పుస్తక పఠనానికి ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్ర ఉద్యమంల గ్రంథాలయాల కోసం పోరాటం చేసిన రాష్ట్ర మనది అని ఆయన గుర్తు చేశారు. ఈ ఉచిత పుస్తక ప్రదర్శన 2019లో ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు 13000 పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. తమకు అవసరం లేని పుస్తకాలను విరాళంగా ఇచ్చి ఇతరులకు విజ్ఞానాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఒకటవ తరగతి పూర్తి చేసిన ధ్రువ కుమార్ రాజు తాను చదివిన పుస్తకాలను విరాళంగా అందజేసినందుకు అతని తల్లిదండ్రులని ఆయన అభినందించారు. మదర్స్ డే సందర్భంగా ధ్రువ కుమార్ తల్లి పై పాడిన పాట ఎంతో అద్భుతంగా ఉందని కొనియాడారు. చిన్నతనం నుంచి విద్యార్థులలో సాహితీ సంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసైన్స్ వేదిక కార్యదర్శి కే. భక్తవత్సల బాబు నాయుడు. నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్. కార్యక్రమ నిర్వాహకులు జి.. మాల్యాద్రి. ఎన్ ప్రియాంక.దీప్తి. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుని సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి రాజేష్ రోయ్



**కాణిపాకం, స్వర్ణ సాగరం మే 11**

కానిపాక స్వామివారిని దర్శించుకున్న కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి. కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామివారి ని దర్శించుకున్న కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజేష్ రాయ్ , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, చిత్తూరు కోర్ట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బాలినేని శ్రీనివాస్ రెడ్డితో భేటీ అయిన జనసేన ప్రసాద్



**మనుబోలు, స్వర్ణ సాగరం:**

జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, ఆరు జిల్లాల ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన బాలినేని శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలులో కీలక సమావేశం జరిగింది. ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాల డీలిమిటేషన్ ప్రక్రియ పై నిర్వహించిన ఈ సమావేశంలో సర్వేపల్లి నియోజకవర్గం, మనుబోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు పెనుబాక ప్రసాద్ ఇతర నాలుగు మండలాల అధ్యక్షులు పాల్గొని, బాలినేని శ్రీనివాసులు రెడ్డి గతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ డీలిమిటేషన్ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.

## కిరమంద గ్రామంలో ఓ వ్యక్తి పై హత్య ప్రయత్నం చేసిన కేసులో ఇద్దరి ముద్దాయిల పై కేసు నమోదు



**బంగారుపాలెం.స్వర్ణసాగరం. మే 11**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల పరిధిలోని కిరమంద గ్రామంలో ఎల్లప్ప కుమారుడు నాగేంద్రబాబు పై హత్య ప్రయత్నం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు సిఐ కథనం వరకు కిరమంద గ్రామానికి చెందిన నాగేంద్రబాబు పై నాగేంద్ర బాబు పెదనాన్న సంపత్ కుమారుడు కిషోర్ భార్య తో నాగేంద్ర బాబు అక్రమ సంబంధం పెట్టుకున్నాడని ఉద్దేశం తో ఆదివారం రాత్రి కిషోర్ కిషోర్ బామరిది దామోదరం లు నాగేంద్ర బాబు ను చంపాలనే ఉద్దేశంతో కత్తి తీసుకొని పొత్తి కడుపుపై పొడవడంతో నాగేంద్ర బాబును స్థానిక బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రి తరలించి ప్రధమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడం తో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు నాగేంద్ర బాబు ఫిర్యాదు మేరకు కిషోర్ అతని బామరిది దామోదరంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు

## అక్షరానికి అండగా.. ఆనాటి బంధం

### అపర్ణ ఆశయాలకు కోవూరు పూర్వ విద్యార్థుల ప్రాణం..



**కోవూరు,స్వర్ణసాగరం, మే 11:**

కాలం ముప్పై తొమ్మిదేళ్లు వెనక్కి వెళ్ళింది.. జ్ఞాపకాలు మళ్ళీ చిగురించాయి.. కానీ, ఈసారి ఆ కలయిక కేవలం పలకరింపుల కోసం కాదు, ఒక ప్రతిభావంతురాలి భవిష్యత్తును వెలిగించడం కోసం. తరగతి గదులు మారిపోవచ్చు, తరం మారిపోవచ్చు.. కానీ చదువు విలువ తెలిసిన హృదయాలు కలిస్తే, పేదరికం తో పాఠం ఆగిపోదని కోవూరు 1987 బ్యాచ్ విద్యార్థులు నిరూపించారు. జిల్లా స్థాయిలో రికార్డు సృష్టించిన ఒక సామాన్య బాలికను, అసామాన్యమైన రీతిలో అక్కున చేర్చుకుని మానవత్వానికి కొత్త నిర్వచనం చెప్పారు.గుమ్మళ్లదిబ్బ పాఠశాలలో పదో తరగతి స్థాపించిన అతి తక్కువ కాలంలోనే ఆ స్కూల్ పేరును జిల్లా వ్యాప్తంగా మారుమోగేలా చేసింది సాయి అపర్ణ. అయితే, ఆ బాలిక ఆర్థిక పరిస్థితిని గమనించిన సుభాష్ సేవా సంఘం అధ్యక్షులు దేవిరెడ్డి సురేష్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు ఎం. మల్లికార్జున రావు.. ఆమె ఉన్నత చదువులకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు.

**ఆర్థిక భరోసా :** సుభాష్ సేవా సంఘం అధ్యక్షుడు దేవిరెడ్డి సురేష్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ గుమ్మళ్లదిబ్బ ఆంగ్ల ఉపాధ్యాయులు ఎం. మల్లికార్జున సమన్వయంతో నాటి మిత్రులంతా కలిసి రూ. 70,000 విరాళాన్ని సేకరించారు. ఆ మొత్తాన్ని నేరుగా విద్యార్థిని ఇంటికే వెళ్లి అందించి, ఆమె ఉన్నత చదువులకు ఎటువంటి ఆటంకం కలగకుండా భరోసానిచ్చారు.ఈ చొరవతో అపర్ణ కుటుంబంలోనే కాక, కోవూరు ప్రజల్లోనూ హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఒక తరం, మరో తరాన్ని చేయి పట్టి నడిపించడం సామాజిక స్పృహకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది.

## కడప బీజేపీ అధ్యక్షుడిపై పోలీసు దౌర్జన్యం చేయడాన్ని కండించిన భాను ప్రకాష్



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. మే 11**

భారతీయ జనతా పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి పై పోలీసులు దాడి చేయడం దుర్మార్గమని బీజేవైఎం చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భాను ప్రకాష్ ఖండించారు. బంగారుపాళ్యం మండల కేంద్రమైన పార్టీ కార్యాలయంలో సోమవారంపత్రికా సమావేశంలో భాను ప్రకాష్ మాట్లాడుతూ, కడప పట్టణంలో హనుమాన్ జన్మాష్టమి సందర్భంగా ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ధ్వంసం చేసి తొలగించడంపై ప్రశ్నించిన హిందూ సంఘాల నాయకులు, కార్యకర్తలపై పోలీసులు దాడులకు దిగడం అన్యాయమన్నారు. అదేవిధంగా ఈ విషయాన్ని ప్రశ్నించిన బీజేపీ కడప జిల్లా అధ్యక్షుడు రామసుబ్బారెడ్డిపై పోలీసులు చేయి చేసుకోవడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై పోలీసులు దౌర్జన్యానికి పాల్పడటం సరైంది కాదన్నారు. హిందూ సనాతన ధర్మానికి సంబంధించిన పండుగలను జరుపుకునే స్వేచ్ఛ కూడా లేకుండా పోయిందా అని ఆయన ప్రశ్నించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బీజేపీ జిల్లా అధ్యక్షుడిపై దాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## పేదల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కాల సుమేర్ జైన్



**స్వర్ణసాగరం డోర్నకల్ మే 11**

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ సహకారంతో డోర్నకల్ పట్టణ కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రెడ్డబోయిన కళ్యాణి నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాల సుమేర్ జైన్, పట్టణ కాంగ్రెస్ నాయకులు రెడ్డబోయిన శంకర్ దివ్య దంపతులు ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల స్వప్నాలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాకిరణంగా నిలుస్తోందని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.

# ఎమ్మెల్యే చొరవతో కొత్త అరుంధతీయవాడ తాగునీటి సమస్యకు పరిష్కారం





### పల్లెమల్లు వెంకటకృష్ణా రెడ్డి

**కోట స్వర్ణసాగరం మే 11**

కోట మండలం గూడలి పంచాయతీ పరిధిలోని కొత్త అరుంధతీయవాడలో గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ చొరవతో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించిందని తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.గత రెండు మూడేళ్లుగా కొత్త అరుంధతీయవాడలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్నందున ప్రజలు నీటి కోసం అనేక ఇబ్బందులు పడుతుండేవారు. అయితే వారి సమస్యను కల్లారా చూసిన స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి స్పందించి గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ కు త్రాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేయవలసిందిగా కోరారు.వెంటనే స్పందించిన స్థానిక ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించి గ్రామంలోని ప్రధాన వాటర్ ట్యాంక్ నుండి కొత్త అరుంధతీయవాడ వరకు సుమారు 500 మీటర్ల వరకు కొత్త పైపులైన్ పనులను వెంటనే పూర్తి చేయించారు.ఈ సందర్భంగా పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను సమస్యలను తెలిపిన వెంటనే ఆ సమస్యలను తమ సమస్యలుగా భావించి సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. తమ గ్రామంలో ఎటువంటి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి తక్షణ చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గూడలి అరుంధతీయవాడ ప్రజలు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డితో పాటు పంచాయతీ కార్యదర్శి జీవన్ కుమార్,స్థానిక నాయకులు,గ్రామ ప్రజలు ఉన్నారు.

## జలధార పరమేశ్వర స్వామి ఇష్టకామేశ్వరి అమ్మవారి విశేష పూజలు..



**కోవూరు,స్వర్ణ సాగరం, మే 11:**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీ జలధార పరమేశ్వర స్వామి, శ్రీ ఇష్టకామేశ్వరి అమ్మవార్ల ఆలయంలో సోమవారం నాడు విశేష పూజా కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. పవిత్ర సోమవారాన్ని పురస్కరించుకుని దేవతామూర్తులను వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేకువజాము నుంచే స్వామివారికి, అమ్మవారికి వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. శ్రీ గణపతి స్వామి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ నందీశ్వర స్వామి శ్రీ నాగ దేవత శ్రీ కాలభైరవ స్వామి శ్రీ జలధార పరమేశ్వర స్వామి శ్రీ ఇష్ట కామేశ్వరి అమ్మవారు ప్రత్యేక అలంకరణలు చేశారు ఈ వేడుకలకు ఉభయకర్తగా పారిశ్రామికవేత్త జె.ఎల్. సత్యం వ్యవహరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జలధార పరమేశ్వర దేవస్థాన కమిటీ సభ్యులు గాదిరాజు భాస్కర్ రావు, కలికి శ్రీధర్ రెడ్డి, రాజా, పిగిలం సుధాకర్, జాతీయ స్విమ్మర్ హరి సింగ్, రేబాల రమణారెడ్డి, నందకుమార్ తదితరులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.

## మొరం అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### హనుమాన్ జయంతి ఉత్సవంలో పాల్గొనాలని భక్తులకు పిలుపుఆలయ ధర్మ కర్త.....రత్నా రెడ్డి



**బైరెడ్డిపల్లి స్వర్ణ సాగరం మే11:-**

బైరెడ్డిపల్లి టూ పలమనేరు కు వెళ్లే జాతీయ రహదారిలో పెంట గ్రామశీ కలదు.ఈ గ్రామం దట్టమైన అటవీ ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో పచ్చని చెట్లు, వాగులు మధ్య 25 అడుగుల అభయ ఆంజనేయ స్వామి దేవాలయం కలదు. ఈ ఆలయాన్ని కొలమాసనపల్లి గ్రామానికి చెందిన రత్నా రెడ్డి అనే స్వచ్ఛంద సేవా కర్తగా పేరొంది,అందరి నోటా అమ్మగా పిలువబడే రతన్నమ్మ నిర్మించింది. స్వామి వారే స్వప్నంలో కంటపడి ఈ ఆలయాన్ని ఆమె చేతుల మీదగా ర్మించుకొన్నాడు.నిర్మించిన నాటి నుండి నేటి వరకు కూడా ఆలయంలో నిత్యం స్వామి వారికి పూజా కైంకర్యాలు జరుగుతున్నాయి. ప్రతి నెలలో వచ్చే అమావాస్య, పౌర్ణమీకి ఈ ఆలయంలో విశేష పూజలు, అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. నేడు హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ, గోపూజ, అభిషేకం,అలంకరణ, కతీ త్రరాధన, సుదర్శన హోమం,రామతారక హోమం, అష్టోత్తర హోమం, సీతారామ కళ్యాణశీ, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదాలు వినియోగం జరుగునని తెలిపారు.

## రెండవ రోజు కూడా కొనసాగుతున్న శాసనసభ్యులు రోషన్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలు



**జంగారెడ్డిగూడెం స్వర్ణ సాగరం**

చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ జన్మదినోత్సవ వేడుకను పురస్కరించుకొని జంగారెడ్డిగూడెం అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత భోజన కార్యక్రమం సోమవారం నిర్వహించారు,చింతలపూడి శాసనసభ్యుల వారి జన్మదినోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన, పట్టణాలలో, మండల కేంద్రాల్లో ఆదివారం నాడు వైభవోపేతంగా పార్టీ క్యాడర్ తో పాటు అభిమానులు నిర్వహించారు,పేద ప్రజలకు సహాయ పడడంలో ముందుండే చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ జన్మదినోత్సవ వేడుకను పురస్కరించుకొని జంగారెడ్డిగూడెం లో పార్టీ అభిమాని పేదలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం భోజనం ఇలా మూడు పూటలు పేదల కడుపు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు,జన్మదిన వేడుక ఆదివారం నాడు రావడం ఆ రోజు అన్న క్యాంటీన్ సెలవు కావడంతో అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు,చింతలపూడిలో కూడా అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు మరియు హాస్పిటల్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో పేషెంట్లకు మరియు వృద్దులకు రొట్టెలు,పండ్లు పంపిణీ చేశారు.

## తల సేమియా వ్యాధితో బాధపడుతున్న మణికంఠకు మానవత శాఖ ఆర్థిక సాయం



**కొయ్యలగూడెం స్వర్ణ సాగరం**

కొయ్యలగూడెం మండలం మానవతా శాఖ వారి ఆధ్వర్యంలో బయ్యనగూడెం గ్రామనికి చెందిన సింగంశెట్టి మణికంఠ అనే బాలుడికి తల సేమియా వ్యాధితో బాధపడుతున్న కారణంగా మానవత శాఖ తరపున 5000 రూపాయలు, మానవత పూర్వాధ్యక్షులు గర్రె వీరభద్ర రావు 2000, అధ్యక్షులు ముప్పనపల్లి వెంకటేశ్వర 1000 రూపాయలు, షేక్ అమీర్ భాష 1000 రూపాయలు,మందపాటి రామకృష్ణ 500 రూపాయలు, శేఖర్ 500 కలిపి మొత్తం పదివేల రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి మానవత జిల్లా మెంబర్ బొమ్మ మోహన్ , మానవతా అధ్యక్షులు మందపాటి రామకృష్ణ , సెక్రటరీ ఆగిరిపల్లి చంటిబాబు,ఎగ్జిక్యూటివ్ నెంబర్ మట్టే శీను, అధ్యక్షులు ముప్పనపల్లి వెంకటేశ్వరరావు ,సీనియర్ సభ్యులు అమీర్ భాష , ఏఎంసి మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు , పారేపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కోడూరు పంచాయతీలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి







**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 11**

సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమవారం మండలంలోని కోడూరు మేజర్ పంచాయతీ లో వివిధ అభివృద్ధి పథకాలను ప్రారంభించారుసి ఎస్ ఆర్ నిధులతోమినరల్ వాటర్ ప్లాంట్లు సిసి రోడ్లు ప్రారంభించారు.కోడూరులో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు ముక్కంటి అమ్మ గిరిజన కాలనీలో నిర్వహించిన సభలో ఆయనమాట్లాడుతూ గిరిజన అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు.ఇతర రాష్ట్రాల్లో కంటే ఆంధ్రప్రదేశ్లో పింఛను ్లరెట్టింపుగా అందిస్తున్నారని తెలిపారు .మాజీ మంత్రి కాకాణితనపై చేస్తున్న విమర్శలను ప్రస్తావిం చారు.మాజీ మంత్రి సర్వేపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడిగా వ్యవహరించడాన్నిప్రస్తావించారు స్థానిక నేత మాజీ సాగునీటి సంఘం అధ్యక్షుడువీరబోయిన గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలలోటిడిపి అధ్య క్షులు కొణతం రఘుబాబు బైనబోయిన శ్రీనివాసులు చింత శీతా రామయ్యచేవూరు శ్రీనివాసులుకంజి సాయిరాంచావా రమేష్ నాయుడు శ్రీధర్ నాయుడు చావకోటయ్య నాయుడుకావల్ రెడ్డి గోపాల్ రెడ్డిబత్తల వెంకట రమణ య్యాఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ కమిటీ పేరుతో అక్రమాలకు దారి





## రైతు కేంద్రం వద్ద గ్రూపు సభ్యులు ఆందోళన

**స్వర్ణసాగరం చిట్టమూరు**

వ్యవసాయ కమిటీ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నట్లు కమిటీ సభ్యులు చిట్టమూరు మండలంలోని అరవపాలెం లోని రైతు కేంద్రం వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 2019లో ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మాగ్రామంలో వ్యవసాయ కమిటీలో సి. హెచ్. సి ఒకగ్రూపు ఏర్పాటు చేసి ఆకమిటీకి కట్టెపోయిన పావని అధ్యక్షురాలుగా, ఉపాధ్యక్షులుగా అద్దూరు నాగరాజు, సభ్యులుగా ఎల్లంపాటి సుధాకర్, పోలయ్య, అరుణమ్మ లను ఎన్నుకోవడం జరిగిందని. ఐతే కమిటీ సభ్యులకు పూర్తి సమాచారం ఇవ్వకుండా అద్దూరు నాగరాజు,వెల్లంపాటి సుధాకర్ ఇరువురు సంతకాలు సేకరించి అడిగినప్పుడు వ్యవసాయ కమిటీ లబ్ధికోసం ప్రజలకోసం అని చెప్పిమోసం చేస్తూ ఆగ్రూపు పేరుతో వచ్చిన 9 లక్షల నగదును అధ్యక్షురాలకి గాని ఇతర సభ్యులుగానీ తెలియజేయకుండా స్వాధీనం చేసుకున్నారని దానిని సకాలంలో చెల్లించకుండా కాలయాపన చెయ్యడం వలన సదరు బ్యాంకు వారు కమిటీ సభ్యులందరికీ నోటీసులు పంపించి పొందుపరిచిన తేదీ లోగా కట్టవలసిందిగా తెలియ పరి చారని లేనియెడల మీఆస్తులు జప్తు చేస్తామని వారు తెలిపినట్లు కమిటీ సభ్యులు వాపోయారు ఈ విషయంపై సంబంధిత అధికారులకు, జిల్లా కలెక్టర్ వారికి అర్జీలు సమర్పించామని దానిపై విచారణకు పుత్తూరు అసిస్టెంట్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారిని కే.లక్ష్మీదేవి డి.ఆర్.సి అగ్రికల్చర్ ఆఫీసర్ సి.వేణుగోపాల్ వచ్చారని వారికి కూడా మా యొక్క వినతిని అర్జీ రూపంలో అందజేశామని తెలిపారు.దీనిపై అధికారులను వివరణ కోరగా స్పందించిన అధికారులు మీరు పంపిన వినతులపై పూర్తి విచారణ జరిపి పై అధికారులకు అందజేస్తామని వారు తెలిపారు.



# ఆకతాయి డ్రైవింగ్ లకు చెక్ పెట్టనున్నారా?





## పేట పోలీసుల తనకిలో 20 బైకులు సీజ్ కేసులు నమోదు

**స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట మే 11 :**

పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని సూచనలు జారీ చేసిన సూళ్లూరుపేట ఎస్సై అజయ్ కుమార్.తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణములో ఆకతాయి యువతకు తమ నిర్లక్ష్యపు మితిమీరిన వేగము ర్యాష్ డ్రైవింగ్లతో పట్టణంలోని ప్రజలను బెంబే లెత్తిస్తున్నారని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో, సూళ్లూరుపేట పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో సోమవారం సాయంత్రం వాహనాలు తనిఖీలు చేపట్టిన పట్టణ పోలీసులు. ఈ నేపథ్యంలో హై స్పీడ్ మరియు ర్యాష్ డ్రైవింగ్లు చేసే 20 వాహనాలపై కేసులు నమోదు చేసి సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్కు తరలించారు.ఈ నేపథ్యంలో ఆకతాయి యువత తమ నిర్లక్ష్యపు డ్రైవింగ్ తో పట్టణవాసులకు ఇబ్బందులు కలగజేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ముఖ్యంగా యువత చేసే వికృత విన్యాసా నిర్లక్ష్యపు ర్యాష్ డ్రైవింగ్ మరియు మితిమీరిన వేగంతో వాహనాలు నడిపిన ఉపేక్షించేది లేదని పేట పోలీసులు తెలిపారు.పాదచారులు,వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని ఫిర్యాదులు రావడంతో పట్టణంలో తనిఖీలు చేపట్టడం జరిగిందని సూళ్లూరుపేట ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. పురవీధుల్లో అతివేగంగా బైక్లు నడిపితే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.సైలెన్సర్ మార్చిన బైక్ల మోడీఫై సైలెన్సర్లు అమర్చిన శబ్ద కాలుష్యంతో ప్రజలకు అంతరాయం కలిగించి,లైసెన్స్ లేని మైనర్లకు బైక్ ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ట్రిపుల్ రైడింగ్ :** బైక్ పై ముగ్గురు ప్రయాణిస్తే యజమానాలు విధిస్తామని తెలిపిన పోలీసుల.ఈ వైఖరి అతి అని భావించినా,రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ఇలాంటి చర్యలు అవసరమని పట్టణ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.ముఖ్యంగా బైక్ రైడర్లు హెల్మెట్ ధరించి,ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎవరికీ ఎలాంటి అంతరాయం కలగదనీ,ప్రజలకు ఇబ్బంది కలిగితే పబ్లిక్ న్యూసెన్స్ వాతావరణం కలిగిస్తే భారీ జరిమానాలతో కూడిన కఠిన చర్యలు తప్పవు.ఫిర్యాదులు వస్తే తప్ప సాధారణ తనిఖీలు నిర్వహించడంలో అలసత్వం వహిస్తున్నారని సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.తమ వంతు బాధ్యతతో నిత్యం ఇలాంటి తనిఖీలు చేపడితే ప్రధాన కూడలి వద్ద లేదా పట్టణ పురవీధుల్లో వాహనాల తనిఖీలు చేస్తే కాస్తంత ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్టు వేసిన వారవుతారని తమ విధి నిర్వహణలో భాగంగా ఇలాంటి చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యపు వైఖరితో వ్యవహరించకుండా తమ వంతు బాధ్యతను పట్టణ వాసులకు తోడ్పాటు అందించాలని అభిప్రాయపడుతున్నారు స్థానిక ప్రజలు.

# టిడిపి సీనియర్ నేత కన్నుమూత



**పెళ్ళకూరు స్వర్ణసాగరం మే11.**

మండలంలోని పసల గుర్రప్ప తోట ప్రాంతానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మాడుపూరు నరసింహులు నాయుడు(80) సోమవారం మృతి చెందారు. టిడిపి నేత మురళీనాయుడుతండ్రినరసింహులునాయుడు మండలంలోని పాలచ్చూరు పంచాయతీ పరిధిలోని పెసల గుర్రప్ప తోటకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులుగా పార్టీకి అనేక సేవలు అందించారు. నరసింహులు నాయుడు (80) సోమవారం సాయత్రం మృతి చెందాడు. సమాచారం అందుకున్న వివిధ ప్రాంతాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నరసింహులు నాయుడు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంగళవారం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# తల్లిని వేధిస్తున్న కూతుళ్లుపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు




**పెళ్లకూరు స్వర్ణసాగరం మే 11.**

కన్నతల్లిని కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నబిడ్డలో ఆస్తికోసం పలు రకాలుగా ఇబ్బందులు పెడుతున్నట్లు బాధితురాలు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసింది.?చెన్నప్పనాయుడుపేట గ్రామాకి చెందిన కదూరు మునెమ్మ (84)కు ఐదుగురు కుమార్తెలు. భర్త మరణానంతరం తనకున్న 5 ఎకరాల పొలాన్ని ఐదుగురు కుమార్తెలకు పంచగా, మిగిలిన ఒక ఎకరం తన పోషణ కోసం ఉంచుకుంది. నలుగురు కుమార్తెలు ఆమెను గాలికి వదిలేయగా చిన్న కుమార్తె జ్యోతి మాత్రమే గత 30ఏళ్లుగా తల్లిని పోషిస్తుంది. ఇటీవల ?నడుము ఆపరేషన్ కోసం మునెమ్మ తన వాటాలోని 34 సెంట్ల భూమిని గతంలోనే అమ్ముకుంది. మిగిలిన 66 సెంట్లను 2013లో తనను సాకుతున్న మనవడు రామాయణం శేఖర్కు గిఫ్ట్ డీడ్ ద్వారా ఇచ్చింది. ?మునెమ్మ కుమార్తెలు కలిసి వృద్ధురాలిని శారీరక, మానసిక వేధింపులకు గురిచేస్తున్నారు. "పొలం అమ్మే హక్కు నీకు లేదు.. పొలంలోకి వస్తే చంపేస్తాం" అంటూ బరితెగించి బెదిరింపులకు దిగుతున్నారని మునెమ్మ కలెక్టర్కు సమర్పించిన అర్జీలో ఆవేదన వ్యక్తం చేసింది. ?తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల సంక్షేమ చట్టం – 2007 ప్రకారం తన ఆస్తిపై తనకు పూర్తి హక్కు ఉందని, దానిని అడ్డుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మునెమ్మ జిల్లా కలెక్టర్ను వేడుకుంది. తన చివరి దశలో ప్రశాంతంగా బ్రతికేలా పోలీసు రక్షణ కల్పించి న్యాయం చేయాలని ఆమె విన్నవించింది.?

# టీపీ కోటలో ప్రభుత్వ భూమి కబ్జా



**నాగలాపురం –స్వర్ణ సాగరం,మే 11:**

నాగలాపురం మండలం టి పి కోట గ్రామపంచాయతీలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా.వివరాలు ఇలా గ్రామ సచివాలయం ఆవరణంలో గ్రామస్తుడు దాదాపుగా 10 అడుగుల వరకు ప్రభుత్వ భూమిని కబ్జా చేయడం జరిగింది. కళ్ళ ముందే ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్న పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి ఏమి పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో గ్రామస్తులు మాట్లాడుతూ దాదాపుగా నాలుగు సంవత్సరాల నుండి గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న అధికారి నిర్లక్ష్యం వల్లనే పంచాయతీ కార్యాలయం వెనక భాగాన ప్రభుత్వ భూమి కబ్జా కావడం జరుగుతుందని, ఏదో వచ్చాం?? చూసాం?? వెళ్ళాం?? అనే విధంగా వ్యవహరిస్తున్న గ్రామ రెవెన్యూ అధికారి గ్రామంలో ఎవరైనా చనిపోతే తప్ప గ్రామ పర్యటన చేయని గ్రామ రెవెన్యూ అధికారి.ఇలాంటి అధికారి వల్ల గ్రామానికి ఎటువంటి ఉపయోగం లేదని ఇప్పటికైనా తహసిల్దార్ స్పందించి నూతన గ్రామ రెవెన్యూ అధికారిని నియమించి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.అలా లేని పక్షంలో గ్రామస్తులు శ్రీకాళహస్తి ఆర్డీవో,జిల్లా కలెక్టర్లు సంప్రదించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అర్జీ రూపంలో ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. ఇదే క్రమంలో పంచాయతీ కార్యదర్శి దాదాపుగా ఆరు నెలలుగా వ్యక్తి ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని గ్రామస్తులు పలుమార్లు తెలియజేసిన పట్టించుకోలేదని గుసగుసలాడుతున్నారు.

# బహుజన యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో అనిల్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



**స్వర్ణసాగరం వాకాడు**

వాకాడు మండలం లోని బాలిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన న్యూస్ విశేషాలు దినపత్రికా ఎడిటర్ బట్టా అనిల్ కుమార్ జన్మదిన వేడుకలను బహుజన యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో సోమవారం అయన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో జర్నలిస్ట్ బట్టా అనిల్ కుమార్ ను బహుజన యూత్ ఫోర్స్ నాయకులు శాలువాతో సత్కారించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బి వై ఎఫ్ నాయకులు మాట్లాడుతూ అనిల్ కుమార్ అతి తక్కువ కాలంలో జర్నలిజంలోకి అడుగుపెట్టి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా నిలుస్తూ సొంత దినపత్రికను స్థాపించి నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి వై ఎఫ్ సలహాదారులు ముమ్మడి వెంకట సుబ్బయ్య, ఐవీ రమణయ్య, దాసరి సుందరం, దార్ల ఏడుకొండలు, బి వై ఎఫ్ కన్వీనర్ శ్రీరాం శివ ప్రసాద్ (శంకర్), అన్ బిన్ సువడుగుల్ సంస్థ డైరెక్టర్ భూపతి మోహన్ సాలాయి, న్యాయవాది దాసరి అశోక్ కాంబ్లే తదితరులు పాల్గొన్నారు.